

తిరుమలగిరి ఆలయానికి విరాళం

జగ్గయ్యపేట: తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి మధిర మండలం దెందుకూరుకు చెందిన అడ్డాడ ఆంజనేయులు దంపతులు రూ.1,00,116 విరాళం సమర్పించారు.



నృత్యం.. నేత్రపర్వం

విజయవాడ కల్చరల్: మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాపీఠంపై శనివారం రాత్రి నాట్యాచారిణి సాయి ప్రసన్న బృందం ప్రదర్శించిన 'తకిట తత్ ఝుం' నృత్యరూపకం నేత్రపర్వంగా సాగింది.



లక్ష్మికి వీడ్కోలు

పోలీస్ శాఖలో పదేళ్లు సేవలందించి అనారోగ్యంతో మృతిచెందిన జాగిలం లక్ష్మికి శనివారం పోలీసు సిబ్బంది అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. -8లో▸

న్యూస్‌రీల్

31న కృష్ణానదికి మహా వస్త్ర సమర్పణ



నాగాయలంక: పవిత్ర కృష్ణానదికి ఈనెల 31వ తేదీన మహా వస్త్ర సమర్పణ వేడుక నిర్వహిస్తున్నట్లు నాగాయలంక శ్రీరామపాద క్షేత్రం కమిటీ చైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, క్షేత్ర పాలకుడు తలశిల రఘుశేఖర్ శనివారం తెలిపారు. సాగర సంగమ వేణి సర్వ పాపహరణిగా సాగర జలాలతో కలసి ఈ ప్రాంత ప్రజలను నిరంతరం తరింప చేస్తున్న నదీమతల్లికి కృతజ్ఞతగా ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. ఆ రోజు మధ్యాహ్నం 3.10 గంటలకు 401 చీరలతో 2005 మీటర్ల పొడవైన తోరణం రూపొందించి కృష్ణవేణికి మహా వస్త్ర సమర్పణ చేస్తామన్నారు. ఈ చీరల తోరణాన్ని శ్రీరామ పాదక్షేత్రం ఘాట్‌లో కృష్ణవేణి విగ్రహం నుంచి అవతలి వైపు గుంటూరు జిల్లా తీరం ఏర్పాటు చేస్తామన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి ప్రకాశం జిల్లాకు చెందిన భక్తులు శనివారం రూ.1.56 లక్షల విరాళం సమర్పించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరుకు చెందిన ఏడూరి శ్రీనివాసరెడ్డి కుటుంబం అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసింది. ఆలయ అధికారులను కలిసి నిత్యాన్నదానానికి రూ.1.56 లక్షల విరాళం అందజేసింది. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు ఆలయ అధికారి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

గురుకుల పాఠశాలలో డీసీఓ తనిఖీలు



మచిలీపట్నంఅర్బన్: మండలంలోని రుద్రవరంలో ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలను శనివారం డీసీఓ మురళీకృష్ణ, ఎంఈఓ ఎం.ఎస్.డి.ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వైద్య శిబిరం నిర్వహించడంతో పాటు, పాఠశాల భవనాలు, వంటశాల, డైనింగ్ హాల్ ప్రాంతాలను వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం డీసీఓ మురళీకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులకు రోజూ పరిశుభ్రమైన ఆహారం, తాగునీరు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సూర్య చంద్ర, పీడీ కిషోర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, చిన్నాపురం హెల్త్ సెంటర్ వైద్యులు పాల్గొన్నారు.

తృప్తి క్యాంటీన్ ప్రారంభం



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ అన్నారు. పంజాసెంటర్ సమీపంలో డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన తృప్తి క్యాంటీన్‌ను మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.తేజ్‌భరత్, మునిసిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్రతో కలిసి సురేష్‌కుమార్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ప్రారంభించిందన్నారు. క్యాంటీన్ ఏర్పాటుకు జీఎస్టీతో కలిపి ప్రాజెక్ట్ వ్యయం రూ.14,51,400 అవుతుందని తెలిపారు. ఈ మొత్తంలో 75 శాతం డ్వాక్రా మహిళలు, 25 శాతం సారాస్ ఏజెన్సీ లోన్ ద్వారా సమకూరుతుందన్నారు. క్యాంటీన్ నిర్వహణ కోసం కంటెయినర్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ క్యాంటీన్లను ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు సమీపంలో ఏర్పాటు చేస్తారన్నారు. మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తేజ్‌భరత్ మాట్లాడుతూ.. 30 వేల మంది డ్వాక్రా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగేలా చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రీజినల్ మేనేజర్ హర్జిత్ సింగ్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

సమస్యల హాస్టళ్లు

- సంక్షేమ హాస్టళ్లలో అరకొర వసతులు
- విద్యార్థులకు అందని దుప్పట్లు, దోమతెరలు
- చలికి వణుకుతూ నేలపై నిద్రించాల్సిన పరిస్థితి
- విద్యార్థులకు చాలినన్ని మరుగుదొడ్లు లేని వైనం
- కొన్నిచోట్ల రాత్రివేళ ఇళ్లకు వెళ్లిపోతున్న విద్యార్థులు



బందరులోని సమీకృత వసతి గృహం ఆవరణలో మురుగునీరు

సాక్షి గ్రాండ్ రిపోర్ట్

చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లాలోని విద్యార్థి వసతి గృహాలు అధ్వానంగా తయారయ్యాయి. కూటమి పాలకుల అలసత్వం, అధికారుల పర్యవేక్షణ లోపం, నిధుల లేమితో కనీస వసతులకు కూడా నోచుకోక పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో ఆశ్రయం పొందుతున్న సమస్యలతో అల్లాడుతున్నారు. బెడ్‌లు, దుప్పట్లు లేక నేలపైనే నిద్రించాల్సిన పరిస్థితులు దాపురించాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చలికి గజగజా వణుకుతున్నారు. ఈ సమస్యలను తెలుసుకున్న తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లకు పంపించడానికి వెనుకంజ వేస్తున్నారు.

హాస్టళ్లలో 3,501 మంది విద్యార్థులు

జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 40 వసతి గృహాల్లో 2,072 మంది, బీసీ సంక్షేమశాఖకు సంబంధించి 43 హాస్టళ్లలో 1,324 మంది, గిరిజన సంక్షేమశాఖకు సంబంధించి ఉయ్యూరు నగర పంచాయతీలో గురుకుల పాఠశాలలో 105 మంది చొప్పున 3,501 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. హాస్టళ్లలో సరిపడా వసతులు లేకపోవటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల విద్యార్థులకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీచేయలేదు. విద్యార్థులు నేలపైనే నిద్రించాల్సి వస్తోంది. మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేక, నాసిరకం కూరగాయలతో భోజనం పెట్టడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు.

మచిలీపట్నం నియోజకవర్గంలో..

మచిలీపట్నంలో ఎస్సీ, బీసీ విద్యార్థుల కోసం సమీకృత వసతి గృహంలో 129 మంది వసతి పొందుతున్నారు. ఈ హాస్టల్‌లో తాగునీటి సౌకర్యం సరిగ్గా లేదు. వాటర్ ప్యూరిఫైయర్ పని చేయక కుళాయి నీరు తాగాల్సి వస్తోంది. కాస్మొటిక్స్ చార్జీలు అందక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ఇప్పటి వరకు దుప్పట్లు పంపిణీ చేయలేదు. నగరంలోని మిగిలిన వసతి గృహాల్లో మరుగుదొడ్లు తప్ప మిగిలిన వసతులు బాగానే ఉన్నాయి. గత ప్రభుత్వంలో నాడు–నేడు ద్వారా పనులు చేశారు.



శిథిలావస్థకుచేరిన కంకిపాడు హాస్టల్ భవనం

అవనిగడ్డ నియోజకవర్గంలో..

కోడూరు బీసీ బాలుర వసతి గృహంలో 55 మంది విద్యార్థులు ఉన్నారు. రెండు ఇరుకు గదుల్లోనే వీరు సర్దుకుంటున్నారు. వసతి గృహం శిథిలావస్థకు చేరింది. శ్లాబ్ నుంచి పెచ్చులూడి కింద పడుతున్నాయి. శిథిలావస్థకు చేరిన వసతిగృహ భవనాన్ని తొలగించకుండా, దానిపై మరో అంతస్తు నిర్మించడం విమర్శలకు తావిచ్చింది. ప్రస్తుతం ఆరు గదులకు స్లాబ్ నిర్మాణం జరుగుతోంది. స్లాబ్ నిర్మిస్తున్న గోడలు బలహీనపడి బీటలు వారాయి. మోపిదేవిలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల, బాలుర ఆశ్రమ పాఠశాల, సాంఘిక సంక్షేమశాఖ బాలుర, బాలికల వసతి గృహాల్లో బెడ్స్ లేక విద్యార్థులు చాపలపై నిద్రిస్తున్నారు.

పామర్రు నియోజకవర్గంలో..

పామర్రు నియోజకవర్గంలోని మొవ్వ మండలంలో నాలుగు వసతి గృహాలు ఉన్నాయి. బీసీ బాలుర వసతి గృహానికి కాంపౌండ్ వాల్ లేదు. చెరువు పక్కనే ఈ వసతిగృహం ఉండటంతో విద్యార్థులు బయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ బాలుర వసతిగృహంలోని మరుగుదొడ్లకు డోర్లు లేవు. తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలాల్లో వసతి గృహాలు లేవు. పామర్రు బీసీ కళాశాలల వసతి గృహంలో మరుగుదొడ్లు బాగానే ఉన్నాయి.

గుడివాడ నియోజకవర్గంలో..

గుడివాడ నియోజకవర్గంలో ఎస్సీ, బీసీ హాస్టళ్లలో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో మరమ్మతులు చేయడంతో విద్యార్థులకు ఇబ్బందులు లేవు. అయితే విద్యార్థులకు ఇంకా దోమతెరలు అందలేదు. ఎస్సీ హాస్టళ్లల్లో మాత్రం విద్యార్థులు నేల మీదే నిద్రిస్తున్నారు.

గన్నవరం నియోజకవర్గంలో..

గన్నవరంలో నాలుగు వసతి గృహాలు ఉన్నాయి. మూడు వసతి గృహాల్లోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. అయితే నేల మీదే విద్యార్థులు నిద్రిస్తున్నారు. కొంత మంది ఇంటి వద్ద నుంచి చాపలు తెచ్చుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే దుప్పట్లు ఇంత వరకు పంపిణీ చేయలేదు.



అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు బీసీ బాలుర వసతి గృహంలో కిటికీ రెక్కలు ఊడిపోయిన దృశ్యం



గొడవర్రులో శిథిలావస్థకు చేరి మూతబడిన హాస్టల్

పెనమలూరు నియోజకవర్గంలో...

పెనమలూరు ఎస్సీ బాలికల హాస్టల్‌ను మార్పు పథకం కింద అభివృద్ధి చేశారు. ఈడుపుగల్లు ఎస్సీ కళాశాల బాలురు వసతి గృహంలో 46 మంది విద్యార్థులు వసతిపొందుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో మరుగుదొడ్ల కల్పన పనులు సమర్థంగా జరిగాయి. హాస్టల్ భవనం నిర్మాణానికి రూ.22 లక్షలతో అంచనాలు ప్రతిపాదించగా నిధులు మంజూరు కావాల్సి ఉంది. కంకిపాడు మండలం గొడవర్రు గ్రామంలోని బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరడం, పిల్లలు లేని కారణంగా మూసివేశారు. కంకిపాడులో ఏర్పాటు చేయాల్సిన బాలుర వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరడంతో గొడవర్రుకు తరలించారు. అయితే ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. ఉయ్యూరులోని ఏపీ గిరిజన బాలుర వసతి గృహంలో 300 మంది విద్యార్థులకు 98 మంది విద్యార్థులు ఉన్నారు. 300 మంది సంఖ్యకు అనుగుణంగా వసతులు ఉన్నాయి.



కోడూరు బీసీ బాలుర వసతి గృహంలో శ్లాబ్ పెచ్చులూడి పడుతున్న దృశ్యం

పెడన నియోజకవర్గంలో..

పెడన పట్టణంలో బీసీ బాలురు, బాలికల వసతి గృహాలున్నాయి. బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో 15 మంది విద్యార్థినులు రోజు వచ్చి ఉదయం టిఫిన్, రాత్రి భోజనం చేసి వెళ్లిపోతున్నారు. బీసీ బాలుర వసతి గృహం అద్దె భవనంలో ఉంది. ఇక్కడ 15 మంది ఇళ్లకు వెళ్లిపోతుండగా 18 మాత్రమే వసతి గృహంలో నిద్రిస్తున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉందని విద్యార్థులు వాపోతున్నారు. టాయిలెట్స్ రెండున్నాయి. వార్డెన్ అప్పుడప్పుడు వస్తున్నారు. కృత్తివెన్ను మండలం చినగొల్లపాలెంలో బీసీ బాలుర, ఎస్సీ బాలికల వసతి గృహాలున్నాయి. అందరూ స్థానికులే కావడంతో ఉదయం టిఫిన్, రాత్రి భోజనం చేసి చదువుకుని విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోతున్నారు.

శిశు వికాస ప్రగతిపై దృష్టిపెట్టండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): శిశు వికాస కీలక ప్రగతి సూచికల (కేపీఐ)పై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు దృష్టిసారించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో మిషన్ వాత్సల్యపై శనివారం సమన్వయ సమావేశం జరిగింది. మిషన్ వాత్సల్య లక్ష్యాలు, వాటి సాధనలో పురోగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. శిశు సంరక్షణ చట్టాలు, కుటుంబ ఆధారిత సంరక్షణకు ప్రోత్సాహం, సంస్థాగత మద్దతు, ఆర్థిక సహకారం, శిశు సంరక్షణ పథకాల అనుసంధానంతో మిషన్ వాత్సల్య అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎత్తుకు తగిన బరువు, పూర్వ ప్రాథమిక విద్య, శారీరక–మానసిక ఆరోగ్యం వంటివాటిపై దృష్టిపెట్టాలని ఇందుకు అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కీలకమని అన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న చిన్నారుల సంక్షేమం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్యను అమలుచేస్తున్నాయని వివరించారు. 2023–24 నుంచి 2024–25 వరకు తల్లి లేదా తండ్రి లేని, తల్లిదండ్రులు లేని 18 ఏళ్ల లోపు 551 మంది బాలబాలికలకు ఈ పథకం ద్వారా నెలకు రూ.4 వేలు చొప్పున రూ.2.73 కోట్లు ఆర్థిక సహాయం అందించామని వివరించారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహాలు, పోక్సో, బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలో ఉన్న 16 బాలల సంరక్షణ కేంద్రాల ద్వారా నాణ్యమైన పారదర్శకమైన సేవలందించాలని, రెస్క్యూ చేసిన బాలబాలికలను జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్–2015 ప్రకారం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి వారి ఆదేశాల మేరకు బాలల సంరక్షణ కేంద్రాల్లో వసతి కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జువైనెల్ డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ సువార్త, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాజేశ్వరరావు, డీపీఓలు సత్యవతి, జ్యోతి, సీడబ్ల్యూసీ సభ్యులు రవి భార్గవ్, సీడీపీఓలు, డీసీపీయూ సిబ్బంది, పర్యవేక్షకులు, బాలల కేంద్రాల ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జర్మన్ భాష శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

చిలకలపూడి(మచిలీపట్నం): ఎస్టీ సామాజికవర్గానికి చెంది బీఎస్సీ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన మహిళలకు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జర్మనీ భాషపై శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఎం.ఫణిదూర్జటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ పదినెలలపాటు ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 30 సంవత్సరాల లోపు ఉండి, ఏపీ ప్రభుత్వ నర్సింగ్ కౌన్సిల్‌లో పేరు నమోదై ఉండాలని, రెండేళ్లపాటు ఆస్పత్రిలో పనిచేసి ఉండాలని సూచించారు. ఆగస్టు ఒకటోతేదీ నుంచి గుంటూరులోని బీఆర్ స్టేడియం ఎదురుగా ఉన్న ప్రభుత్వ వసతి గృహంలో నిర్వహించే ఈ శిక్షణకు హాజరయ్యేందుకు ఆసక్తిగల అభ్యర్థులు తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 77949 27921 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు.

తక్కువ ఖర్చుతో మ్యాజిక్ డ్రెయిన్‌లు



మ్యాజిక్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓలు

నందిగామ రూరల్: మ్యాజిక్ డ్రెయిన్‌లతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, వాటిని తక్కువ ఖర్చుతో నిర్మించుకోవచ్చని డీపీఓ లావణ్య కుమారి సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మండలంలోని సోమవరం గ్రామంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణ పనులను 25 జిల్లాల డీపీఓలు, సీఈఓలతో కలిసి ఆమె శనివారం పరిశీలించారు. ముందుగా ఏపీడీఓలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు మ్యాజిక్ డ్రెయిన్ వివరాలను డీపీఓలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.90 వేల ఖర్చుతో 100 మీటర్ల మేర డ్రెయిన్ నిర్మిస్తున్నామని లావణ్యకుమారి తెలిపారు. ఈ డ్రెయిన్‌లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ఇంకిపోతుందని వివరంచారు. తద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చని సూచించారు. మురుగు నీరు నిల్వ ఉండకపోవటంతో దుర్వాసన, దోమల వ్యాప్తి కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.

500 మీటర్లకు ఐదు మ్యాజిక్ డ్రెయిన్‌లు

సోమవరం గ్రామంలో రెండు వేల మీటర్ల మేర మ్యాజిక్ డ్రెయిన్‌ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని ఏపీడీఓలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా కలెక్టర్ వెయ్యి మీటర్లకు ప్రతిపాదించగా ప్రస్తుతం 500 మీటర్ల మేర ఐదు మ్యాజిక్ డ్రెయిన్‌ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మిగిలిన వెయ్యి మీటర్ల పనులను ప్రతిపాదనల అనంతరం చేపడ్తామన్నారు. గ్రామంలో జరుగుతున్న మ్యాజిక్ డ్రెయిన్‌ల పని తీరుపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈటీపీఆర్డీ రామేశ్వరరావు, ఏపీఓ శరత్, పలు శాఖల అధికారులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీతాల సమస్య పరిష్కరించాలి : యూటీఎఫ్



దీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న యూటీఎఫ్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న జీతాల సమస్యను తక్షణం పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు జరిగి 45 రోజులు కావస్తున్నా వారి జీతాల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద శనివారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నక్కా వెంకటేష్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు జరిగి 45 రోజులు గడిచినా కేడర్ స్ట్రెంత్ వివరాలు కిందికి పంపక పోవడం, పొజిషన్ ఐడీలు లేక పోవడంతో జూన్, జూలై నెలల జీతాలు డీడీఓలు చేయడానికి ఆటంకం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో 25 వేల మందికి రెండు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ మాట్లాడుతూ.. హైస్కూల్ ప్లస్‌లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య, నాయకులు ఎం.కృష్ణయ్య, పి.లీల, పి.నాగేశ్వరరావు, డి.హరిప్రసాద్, బి.రెడ్‌స్టార్, ఎం.లింగారెడ్డి, జె.సుధానంద్ తదితరులు పాల్గొన్నారు.

LATEST NOTIFICATIONS
IBPS-XV
PROBATIONARY OFFICERS 5208 VACANCIES Last Date: 28-7-2025
SPECIALIST OFFICERS 1007 VACANCIES Last Date: 28-7-2025
Batches on 28-7-2025 (6.30 am - 9.30 am)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 11-8-2025 (5 pm - 8 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
TECHNICIANS 6238 VACANCIES
LAST DATE:28-7-25
NOTIFICATIONS SOON : NTPC/JE/GROUP-D/RPF/PARAMEDICAL
7-8-2025 (1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

క్లుప్తంగా

అమ్మ సన్నిధిలో సేవకు అవకాశం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గగుడిలో పండుగలు, పర్వదినాలతో పాటు రద్దీ సమయాల్లో నిస్వార్థంగా ఉచిత సేవ చేసే సేవకులు, భక్త బృందాలకు ప్రాధాన్యత ఇవ్వాలని దేవస్థానం నిర్ణయించింది. ఈ మేరకు సేవ చేయడానికి ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించినట్లు ఆలయ ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి సేవ చేసుకునే సమయం, తేదీతో పాటు ఎన్ని రోజులకు సేవ చేసుకునే అవకాశం, తాత్కాలిక గుర్తింపు కార్డు, వసతి వంటి అంశాల గురించి ముందుగానే మొబైల్‌కు సమాచారం అందిస్తారు. www.kanaka durgamma.org లో వాలెంటరీ విభాగంలో తమ పేరు, ఫోన్ నంబర్, చిరునామా, ఫొటో, ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

మరో వ్యక్తి పరిస్థితి విషమం



బంటుమిల్లి: మండల పరిధిలోని పెందుర్రు గ్రామం వద్ద 216 జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మరణించగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో రహదారిపై ఎదురెదురుగా వేగంగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలపై ఉన్న ముగ్గురు వ్యక్తులు రోడ్డుపై పడిపోయారు. ప్రమాద తీవ్రతకు ద్విచక్ర వాహనాలు ఒక దానికొకటి ఇరుక్కుపోయి రోడ్డుపై చిందరవందరగా పడ్డాయి. ప్రమాదాన్ని గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌ఐ గణేష్‌కుమార్ ప్రమాదానికి కారణాలను విచారిస్తున్నారు. ఏలూరు జిల్లా పెదపాడు మండలం ఏపూరు గ్రామానికి చెందిన చెరుకుమిల్లి శివకుమార్(25), గుర్రం పవన్‌కుమార్ తాపీ మేస్త్రీలుగా పని చేస్తున్నారు. యానాం నుంచి జంక్షన్ వైపు వస్తుండగా, కృత్తివెన్ను మండలం అడ్డపర్ర గ్రామానికి చెందిన నరేష్(25) బైక్‌పై స్వగ్రామానికి వస్తుండగా ప్రమాదం జరిగింది. శివకుమార్ స్పాట్‌లో చనిపోగా, నరేష్ ఆస్పత్రిలో మరణించాడు. పవన్‌కుమార్‌కు బందరు ఆస్పత్రి చికిత్స అందిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



ఈ ఫొటోలోని వ్యక్తి పేరు కాకర్ల కొండా. ఇతనిది జి.కొండూరు మండల పరిధి గంగినేని గ్రామం. కొండాకు భార్య, పాఠశాలకు వెళ్లే ఇద్దరు కుమారులు ఉన్నారు. కొండా వెల్డింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో తాను పనిచేయగా వచ్చిన సొమ్ములో కొంత పొదుపు చేసుకుంటూ గ్రామంలోనే నమ్మకంగా ఉంటున్న ఇందుర్తి సత్యనారాయణ అనే వ్యక్తి వద్ద చిట్టీలు కట్టేవాడు. 20 ఏళ్లుగా గ్రామంలో తెలిసిన వ్యక్తి కావడంతో రూ.60 వేల చిట్టీలు రెండు, రూ.1.20 లక్షల చిట్టీ ఒకటి వేశాడు. అంతే కాకుండా తన వద్ద దాచుకున్న రూ.3 లక్షలను సైతం సత్యనారాయణకు వడ్డీకి ఇచ్చాడు. ఇటీవల సత్యనారాయణ అదృశ్యం కావడంతో కొండా కుటుంబం లబోదిబోమంటుంది. తన ఇద్దరు కుమారుల భవిష్యత్తు కోసం రెక్కల కష్టం మీద పొదుపు చేసుకున్న రూ.5.20 లక్షలను కోల్పోవడంతో బాధిత కుటుంబం తీవ్ర మనోవేదనలో పడింది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటికీ తమకు న్యాయం జరగలేదని కొండా వాపోతున్నారు. వడ్డీ సంగతి దేవుడెరుగు తనకు అసలు డబ్బులైనా ఇప్పించాలని కోరుతున్నాడు.

పల్లెల్లో ఆర్థిక మోసగాళ్లు

- తీవ్రంగా నష్టపోతున్న పేద కుటుంబాలు
- అధిక వడ్డీలు ఆశ చూపి రూ.కోట్లు దండుకుంటున్న వైనం
- అప్పులు, చిట్టీల పేరుతో టోకరా
- ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ మోసాలకు పాల్పడుతున్న ఉద్యోగులు
- లబోదిబోమంటున్న బాధితులు



సున్నంపాడు పోస్టాఫీసులో అధికారుల విచారణకు హాజరైన బాధితులు(ఫైల్)

జి.కొండూరు: గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలు ఆర్థిక మోసగాళ్ల ఉచ్చులో పడి మోసపోతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు కాయాకష్టం చేయగా వచ్చిన సొమ్మును రూపాయి రూపాయి కూడబెట్టి చిట్టీలు కట్టి, వడ్డీల కోసం అప్పులు ఇచ్చి మోసపోతున్నారు. ఇదంతా ఎందుకని ప్రభుత్వ రంగ సంస్థల్లో పొదుపు చేసుకుంటే సొమ్ము భద్రంగా ఉంటుందని భావిస్తే ఉద్యోగుల రూపంలో అక్కడా మోసపోక తప్పడంలేదు. పేద ప్రజల అమాయకత్వాన్ని ఆదాయంగా మార్చుకొని పక్కా ప్రణాళికతో మోసాలకు పాల్పడుతున్నారు. నిందితుల నుంచి సొమ్ము రికవరీ చేయడంలో వ్యవస్థలు విఫలమవడంతో బాధితులు ఒక జీవిత కాలపు నష్టాన్ని చవిచూస్తున్నారు. ఆర్థిక మోసాలు, పొదుపు మార్గాలపై ప్రభుత్వ రంగ సంస్థలు పల్లెల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు దిశానిర్దేశం చేస్తే తప్ప ఇటువంటి మోసాలను కట్టడి చేయలేని పరిస్థితి కనిపిస్తోంది.

రూ.కోటిన్నర వరకు వసూలు..

జి.కొండూరు మండల పరిధి గంగినేని గ్రామంలో నమ్మకంగా ఉంటున్న ఇందుర్తి సత్యనారాయణ చిట్టీల పేరుతో కొంత, అప్పులు చేసి కొంత మొత్తంగా కోటిన్నర రూపాయలు తీసుకొని గ్రామం నుంచి పరారైన ఘటన ఈ నెల 6న వెలుగులోకి వచ్చింది. నిందితుడిని పోలీసులు విశాఖపట్నంలో అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినప్పటికీ తన వద్ద ఏమీ లేదని చెప్పడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితులంతా గంగినేని, దుగ్గిరాలపాడు, సున్నంపాడు, కొత్తపాలెం గ్రామస్తులే. వీరంతా కూలీ, నాలీ చేసుకొని రూపాయి రూపాయి కూడబెట్టుకొని పిల్లల భవిష్యత్తు కోసమని దాచుకున్న సొమ్మును వడ్డీకి ఆశపడి సత్యనారాయణకు అప్పులు ఇచ్చి మోసపోయారు.

పోస్టుమాస్టరే మోసం చేయడంతో..

జి.కొండూరు మండల పరిధి సున్నంపాడు గ్రామంలోని పోస్టాఫీస్‌లో గ్రామస్తులు వివిధ రూపాల్లో దాచుకున్న డబ్బును పోస్టుమాస్టరే కాజేయడంతో గ్రామస్తులంతా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ పోస్టాఫీసులో రూ.2 లక్షలు డిపాజిట్ చేసిన గ్రామానికి చెందిన ఓ మహిళ తన అకౌంట్‌ను విజయవాడలో చెక్ చేయించగా ఈ ఘటన ఈ నెల 11న వెలుగులోకి వచ్చింది. మొదట ఈ మోసం రూ.కోటి వరకు ఉంటుందని భావించినప్పటికీ అధికారులు విచారణలో రూ.30 లక్షల వరకు కాజేసినట్లు గుర్తించారని తెలుస్తోంది. ఈ డబ్బు రికవరీ ప్రక్రియ కొనసాగుతున్నందున అధికారులు వివరాలను వెల్లడించలేదు. దీనిపై సీబీఐ అధికారులు సైతం విచారణ జరిపారు.

అధిక వడ్డీలు ఆశ చూపి..

జి.కొండూరు మండల పరిధి దుగ్గిరాలపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి హైదరాబాద్ కేంద్రంగా మార్కెటింగ్ ఏజెన్సీని స్థాపించి, చాక్లెట్, బిస్కెట్ కంపెనీలు నడుపుతున్నట్లు ప్రజలను నమ్మించాడు. ఆ తర్వాత తిరువూరు, మైలవరం, నందిగామ నియోజకవర్గాలతో పాటు విజయవాడ పరిధిలో బంధువులు, స్నేహితుల ద్వారా పెట్టుబడి రూపంలో రూ.వందల కోట్లు వసూలు చేశాడు. కొంత కాలం పాటు వడ్డీలు చెల్లించి భారీ మొత్తంలో వసూలు చేసిన తర్వాత మార్కెటింగ్ ఏజెన్సీని మూసివేశాడు. ఈ ఘటన 2023, ఆగస్టు 23న వెలుగులోకి వచ్చింది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టిన వారికి ఆధారాలు లేక, భారీగా పెట్టుబడి పెట్టిన వారు ఇన్‌కమ్‌ట్యాక్స్ సమస్య తలెత్తుతుందని ఫిర్యాదు చేసేందుకు ముందుకు రాలేదు.

తల్లికి వందనం పేరుతో మోసం

తల్లికి వందనం డబ్బులను ప్రభుత్వం జూన్ 12వ తేదీన విడుదల చేసింది. జి.కొండూరు మండల పరిధి వెంకటాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులను సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. ఫోన్‌లు చేసి మీకు తల్లికి వందనం డబ్బులు రావాలంటే ముందుగా మీరు కొంత డిపాజిట్ చేయాలంటూ ముగ్గురి నుంచి రూ.44 వేలను కాజేశారు. ఈ ఘటనతో కంగుతిన్న బాధితులు గ్రామస్తులను అప్రమత్తం చేయడంతో గ్రామస్తులు సైబర్‌నేరగాళ్ల బారి నుంచి తప్పించుకోగలిగారు.

తొలి న్యాయ సేవా సహాయ కేంద్రం ప్రారంభం



విజయవాడలీగల్: రాష్ట్రంలో తొలి న్యాయ సేవా సహాయ కేంద్రాన్ని విజయవాడలోని రాష్ట్ర సైనిక్ బోర్డు కార్యాలయంలో ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఇన్‌చార్జి చైర్మన్ పి.భాస్కర రావు శనివారం ప్రారంభించారు. భాస్కర రావు మాట్లాడుతూ.. న్యాయ న్యాయసేవా సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని, తమకు ఉన్న న్యాయ సంబంధిత సమస్యలకు ఉచితంగా పరిష్కారాన్ని పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. న్యాయ సేవా సహాయ కేంద్రం ద్వారా దేశానికి సేవ చేసిన సైనికులు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులకు అలాగే అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించనున్నారు. సమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందించేందుకు న్యాయసేవా సహాయ కేంద్రాలను ఏర్పాటుచేయడం ద్వారా, సమాజానికి వారి సేవలకు గౌరవం తెలపడం లక్ష్యంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ(నల్సా) వీర్ పరివార్ సహాయత యోజన – 2025 పని చేస్తోంది. నల్సా ఆధ్వర్యంలో నల్సా వీర్ పరివార్ సహాయత యోజన – 2025 పథకాన్ని ప్రవేశపెట్టారు. వీరి ఆదేశాలను అనుసరించి ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సూచనలను మేరకు మెంబర్ సెక్రటరీ బి.హిమబిందు ఆధ్వర్యంలో న్యాయ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఏపీ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ డెప్యూటీ సెక్రటరీ హెచ్.అమరరంగేశ్వరరావు, రాష్ట్ర సైనిక్ బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చర్చనీయాంశమైన.. లొంగుబాటు



గూడూరు: మావోయిస్టు దంపతులు జోరిగే నాగరాజు (కమలేష్), ఆయన భార్య మేడక జ్యోతీశ్వరి (అరుణ) శనివారం ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా ముందు లొంగిపోయిన ఘటన కృష్ణాజిల్లా, గూడూరు మండల కప్పలదొడ్డిలో చర్చాంశనీయంగా మారింది. ముఖ్యంగా జ్యోతీశ్వరి తల్లిదండ్రులు, తాతల కాలం నుంచి కప్పలదొడ్డిలోనే నివాసం ఉండేవారు. ఉన్నత చదువుల కోసం వేరు ప్రాంతాలకు వెళ్లిన జ్యోతీశ్వరి దాదాపు 30 సంవత్సరాలుగా ఊరికి రాలేదని స్థానికులు చెబుతున్నారు. మూడేళ్ల క్రితం తల్లిదండ్రులు ఇద్దరూ రెండు రోజుల వ్యవధిలోనే హఠాన్మరణం చెందారు. తల్లిదండ్రుల చివరిచూపు చూడటానికి కూడా రాని జ్యోతీశ్వరి తాజా లొంగుబాటు అంశం స్థానికంగా చర్చనీయాంశమైంది.

రేపు ధర్నా చౌక్‌లో మహిళల నిరాహార దీక్ష

మహిళా రిజర్వేషన్ చట్ట సవరణకు డిమాండ్



మాట్లాడుతున్న కేసన శంకరరావు, నాయకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): బీసీ మహిళలకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసిన అనంతరం అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 28న విజయవాడ ధర్నా చౌక్‌లో మహిళలు నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. ఈ దీక్షల్లో పెద్ద సంఖ్యలో ఓబీసీ మహిళలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. విజయవాడ టిక్కిల్ రోడ్డులోని బీసీ ఉద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో కేసన శంకరరావు మాట్లాడారు. జాతీయ స్థాయిలో జనగణనలో కులగణన జరిగి, ఆపై నియోజకవర్గాల పునర్విభజన చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. అనాదిగా భారతీయ ఆధిపత్య – పెత్తందారీ సమాజంలో ఓబీసీలు మొత్తంగా సామాజిక అణచివేతకు–ఆర్థిక దోపిడీకి గురై, అన్ని రంగాల్లో, అన్ని విధాలా వెనుకబడి ఉన్నారన్నారు. విద్య, సాంఘికం, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన ఓబీసీ మహిళలు, అగ్రకుల మహిళలతో పోటీపడి గెలవడం అసాధ్యమన్నారు. పార్లమెంట్ చట్టం చేసిన విధంగా ఉన్నదున్నట్లు అమలు చేస్తే, పార్లమెంటులో వంద శాతం అగ్రకుల మహిళలే ఉంటారని చెప్పారు. అందుకే ఓబీసీ మహిళలకు సబ్ కోటానిస్తూ ఈ వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే సవరణ చేసిన అనంతరమే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు. సమావేశంలో కుమ్మర క్రాంతికుమార్, ఉద్యోగ విభాగ రాష్ట్ర అధ్యక్షుడు మానేపల్లి వీవీఎస్ మూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులు గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, మేకా వెంకటేశ్వరరావు, చెప్పాడ చందు, వాక వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రూ.6 వేల కోట్ల వాటర్ ప్రాజెక్ట్‌ను మోదీ దృష్టికి తీసుకెళ్లాం

గుడ్లవల్లేరు: జల్ జీవన్ మిషన్ ద్వారా రూరల్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.6 వేల కోట్లతో వాటర్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనాల రూపొందించామని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మండలంలోని అంగలూరులో పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ తాగునీటి ప్రాజెక్టును ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం, కేంద్ర సంస్థల సహకారంతో ఈ మెగా ప్రాజెక్టు కార్యరూపం దాల్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పార్లమెంటు పరిధిలోని రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ముఖ్యంగా కృష్ణానదికి ఆనుకొని ఉన్న ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రజాప్రతినిధులందరం ఉమ్మడిగా కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని రోడ్ల సమస్యలను సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో అన్ని రహదారులతో పాటుగా, రైతులకు ఉపయోగపడేలా డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనల రూపొందించినట్లు ఎంపీ చెప్పారు. కొన్ని కారణాలతో ఆగిన మచిలీపట్నం – తిరుపతి ట్రైన్ త్వరలో తిరిగి ప్రారంభమవుతుందన్నారు. రూ.18 కోట్ల నిధులతో గుడివాడ మెయిన్ రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. బైపాస్ రోడ్డు సమస్యను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లానని ఆ సమస్యను కూడా పరిష్కరిస్తానన్నారని తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏఎంసీ చైర్మన్ పాట్లూరి రవి, సర్పంచి మేడేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికార లాంఛనాలతో లక్కీకి వీడ్కోలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): పోలీస్ శాఖలో 10 ఏళ్ల సేవలందించి అనారోగ్యంతో మృత్యువాత పడిన జాగిలం లక్కీకి శనివారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. లాబ్రాడార్ రీట్రీవర్ జాతికి చెందిన లక్కీ 2015లో జన్మించగా, దానికి హైదరాబాద్‌లోని ఐఐటీఏ, ఐఎస్‌డబ్ల్యూ శిక్షణ సెంటర్‌లో డాగ్ హ్యాండ్లర్ ఏఆర్‌హెచ్‌సీ సీహెచ్‌డీ ప్రసాద్ ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అనంతరం నగరానికి ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కోసం బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు చర్యల్లో చురుగ్గా పాల్గొనేదని పోలీస్ సిబ్బంది తెలిపారు. 10 ఏళ్ల పాటు లక్కీ తనదైన నైపుణ్యాన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించి ప్రముఖుల పర్యటనల్లో కీలకంగా వ్యవహరించింది. అనారోగ్యంగా తుదిశ్వాస విడిచిన లక్కీ మృతి పట్ల నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఆదేశాల మేరకు డీసీపీలు ఏబీటీఎస్ ఉదయరాణి, కేజీవీ సరిత, సీఎస్‌డబ్ల్యూ డీసీపీ ఎస్‌వీడీ ప్రసాద్, ఏసీపీ కృష్ణంరాజు, ప్రేమ్‌కుమార్, ఆర్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు ఇతర అధికారులు లక్కీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

టీచర్ల జీతాల చెల్లింపులో జాప్యాన్ని నివారించాలి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఇటీవల జరిగిన బదిలీల్లో ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సంబంధించిన పొజిషన్ ఐడీలను కేటాయించి వారికి వెంటనే జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని డీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను, ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ సుబ్బారెడ్డిని కలిసి వివిధ సమస్యలను చర్చించి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను మాట్లాడుతూ జీతాల చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ముఖ ఆధారిత హాజరు నమోదుకు గతంలో ఇచ్చిన హామీలను అనుసరించి ఉదయం 9 గంటల నుంచి 9.10 వరకు గ్రేస్ పీరియడ్‌గా ప్రకటించాలన్నారు. తెలుగు, హిందీ సబ్జెక్టులకు సంబంధించి ఉద్యోగున్నతులు కల్పించాలన్నారు. పదో తరగతి స్పాట్ వేల్యూషన్, పరీక్ష నిర్వహణ, పాఠశాల నిర్వహణ గ్రాంట్ల బకాయిలు తక్షణమే విడుదల చేయాలన్నారు. యాప్‌ల భారాన్ని తగ్గించి బోధన సమయం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

హెల్త్ యూనివర్సిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యుల నియామకం

లబ్బీపేట(విజయవాడతూర్పు): డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా ముగ్గురిని నియమించారు. ఈ నెల 16న జరిగిన యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం వారిని నియమిస్తూ రిజిస్ట్రార్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. సభ్యుల్లో గుంటూరు వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.సుబ్బారావు, వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన ఫిజిషియన్ డాక్టర్ టీడీ వరుణ్‌కుమార్‌రెడ్డి, విజయవాడకు చెందిన డాక్టర్ వై.సాయి కిషోర్‌లను నియమించారు. హెల్త్ యూనివర్సిటీ తరపున ఏపీ మెడికల్ కౌన్సిల్‌కు ఇద్దరు సభ్యులను నామినేట్ చేస్తూ రిజిస్ట్రార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ఆముదాలవలసకు చెందిన డాక్టర్ సీహెచ్ సుధాకర్, విజయవాడకు చెందిన సూరపనేని సురేష్‌బాబు ఉన్నారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): కదులుతున్న రైలు నుంచి బ్రిడ్జిపై జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటనపై విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీసులు(జీఆర్పీ) శనివారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణానదిపై రైలు బ్రిడ్జిపై వ్యక్తి మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన రైల్వే సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై హెడ్‌కానిస్టేబుల్ పార్థసారథి సిబ్బందితో వెళ్లి వివరాలు సేకరించారు. మృతుని వయసు 40 ఏళ్లు ఉంటాయని, ఒంటిపై నీలం రంగు ఫ్యాంట్, నలుపు, లేత ఆకుపచ్చ రంగు టీ షర్ట్ ధరించి ఉన్నాడని, ఎడమ చేతిపై సూర్యుడు బొమ్మ, కుడి చేతిపై పాము, తెలు బొమ్మల పచ్చబొట్లు ఉన్నాయని, ఇతర ఎటువంటి ఆధారాలు లభ్యంకాలేదని తెలిపారు. కదులుతున్న రైలు నుంచి జారి బ్రిడ్జిపై పడటంతో ఇనుప గడ్డర్లు తలకు తగిలి మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు 88971 56153, 94406 27544 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన — NIT NO.03/EE2/2025-26, Dt: 23-07-2025

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు సాంకేతిక విభాగమునకు సంబంధించి 1) జమ్మిదొడ్డి వద్ద రూములు రిపేర్లు 2) కొండ క్రింద MS ఆర్చ్ ఫ్రేమ్స్ మరియు క్యూ ఫ్రేమ్స్ 3) CC Platform చైనా వాల్ నుండి కనక దుర్గా నగర్ వరకు 4) లడ్డు trays 5) సి.వి రెడ్డి రిపేర్లు 6) కొండ క్రింద రిటైనింగ్ వాల్ నిర్మించుటకు 7) U.G. Cable పనులు చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తికలవారు https://tender.apeprocurement.gov.in లో Endowments department సీ.నెం. 1 టు 7 వర్క్స్ నందు దర్శించవచ్చును. టెండర్లు డౌను లోడు ది:29-07-2025 మ. 3.00 గం॥ల నుండి ది:05-08-2025 ఉ. 11.00 గం॥ల వరకు. టెండరు దాఖలు చేయు చివరి తేది:05-08-2025 మ. 3.00 గం॥ల వరకు. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలో లేదా ఫోన్: 0866-2423800 ద్వారా సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవ మరియు వివరాలకు కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.



9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9010223734
9010201611	అవనిగడ్డ - 7995566983	నందిగామ - 7995092114
9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
9912220539	పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
	నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
	గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Goods

XEROX FOR SALE
జిరాక్స్ షాప్ మెషినరీ Canon 3300/4245, 3 ఫీట్ వైడ్ Scanner, Konica కలర్ Mug & T-Shirt ప్రింటింగ్ మిషన్స్ అమ్మకం. ✆ 98857 30003

Real Estate

గన్నవరం ఎయిర్‌పోర్టుకు దగ్గరలో సిద్ధార్థ మెడికల్ కాలేజీ ఆనుకొని గజం 17000, తేలప్రోలు హైవేకి ఆనుకొని గజం 12000, మల్లవరం ఇండస్ట్రీయల్ హబ్ గజం 7000 సంప్రదించండి. ✆ 90320 63116

FLAT FOR SALE
2 BHK & 3 BHK డీలక్స్ అపార్ట్‌మెంట్స్ E/F ఫ్లాట్స్ 1362 Sft నుండి 2114 Sft వరకు అన్ని సౌకర్యాలతో కలవు. గొరింకల్ నగర్, కానూరు. ✆ 97017 98726, 89196 79256

తాడిగడప మనోజ్‌నగర్, సాయిబాబా గుడి ఎదురుగా గల రాధాకృష్ణ రెసిడెన్సీ నందు ఫ్లోర్‌కి ఒక్కటి చొప్పున New 3 BHK (2150 S.Ft) ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకము. ✆ 98483 31213

బందర్ రోడ్డు సిద్ధార్థ Eng కాలేజీ ఎదురు పద్మజా నగర్‌లో న్యూ 3 BHK ఫ్లాట్ 1800 Sft. గృహప్రవేశానికి కలదు. ఫ్లోర్‌కి 1 ఫ్లాటే. ✆ 94400 31268

VJA, LIC కాలనీ జయప్రకాష్ నగర్ 1st లైన్ లగ్జరీ 3 BHK ఫ్లాట్స్ ఏలూరు రోడ్ సీతారామపురం, రావిరాల వారి వీధి, Axis బ్యాంక్ ATM రోడ్‌లో 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 90305 06249

విజయవాడ మొగల్రాజపురం నవోదయ స్కూలు ఎదురుగా కోస్టల్ అపార్ట్‌మెంట్ నందు 2 BHK గ్రౌండ్ ఫ్లోర్ (600 చదరపు అడుగులు) కారు పార్కింగ్ తో అమ్మకం. ధర: 35,25,000/- సంప్రదించండి ఫోన్: 85007 37579

2350 S.ft. గల న్యూ 3 BHK లగ్జరీ ఫ్లోర్‌వైజ్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. ప్రియ పిల్లల హాస్పిటల్ దగ్గర, పంటకాలువ రోడ్, పటమట. ✆ 97017 98726, 93931 88388

HOUSE FOR SALE
విజయవాడ ప్రసాదంపాడు కొమ్మా రామస్ట్రీట్‌లో పడమర ఫేస్‌తో 195 చ.గ.లో G+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. ఫోన్: ✆ 93984 81243

LAND FOR SALE
19 Cents Land for Sale @ Enikepadu Near Railway Gate East & Road Facing. Contact : 9246553522

PLOT FOR SALE
శ్రీ వల్లభనేని ఎస్టేట్స్: రూ. 1,50,000/-కే 100 గజాలు అద్దంకి దగ్గరలో 10 ఎర్రచందనం మొక్కలతో అమ్మకం. సంప్ర॥ ✆ 81438 82818

TO-LET COMMERCIAL
సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీ మెయిన్ రోడ్డు ఇండియన్ బ్యాంకుపైన ఫస్ట్ ఫ్లోర్ 1500 S.Ft కమర్షియల్ స్పేస్ బ్యాంకు, ఆఫీసులకు అద్దెకు. ✆ 91216 54444

బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ఎదురు జమ్మిచెట్టు సెంటర్ లో 700 S.Ft G/F & 1st ఫ్లోర్ 1200 S.Ft మొత్తంగా/ఫ్లోర్ వైజ్‌గా అద్దెకు కలదు ✆ 99664 53453

BUILDING & CONSTRUCTIONS
20 సం॥ల కన్‌స్ట్రక్షన్స్ అనుభవంతో, 100% క్వాలిటీ మెటీరియల్స్‌తో అతి తక్కువ SFT రేటుకు మీ ఆలోచనకు తగ్గట్టుగా కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్డింగ్స్ కట్టించి ఇవ్వబడును. KSB Constructions, VJA ✆ 95531 31548

Services

HEALTH CARE
ఆయుర్వేద కీళ్లనొప్పుల చికిత్స. మెడ, భుజం, నడుము, మోకాళ్ళు, మడమ నొప్పులకు మూడు బడును. సమయం: సా 4 గం నుండి 6 గం వరకు. అపాయింట్‌మెంట్ ద్వారా సంప్రదించండి బందర్‌రోడ్, బందరు లాకులు బస్టాప్ వెనుక, గవర్నర్‌పేట, VJA. ✆ 94416 35220

Wanted

పటమట పంటకాలువ రోడ్‌లోని N & D Dental Careలో పని చేయుటకు అసిస్టెంట్ కావలెను. వర్క్ టైం ఉ: 9.30 - 1.30 సా: 4.30-8.30 సంప్ర: ✆ 97030 37037

Vihari Honda సింగ్‌నగర్, గాంధీనగర్, భవానీపురం షోరూమ్‌లలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ✆ 97032 18818 మరియు క్యాషియర్ & జూనియర్ అకౌంటెంట్స్ కావలెను. ✆ 97032 18816

వ్యవసాయ భూములలో పురుగుల మందులు స్ప్రే చేయుటకు అనుభవం ఉన్న లేదా ట్రైనింగ్ అయిన అగ్రికల్చరల్ డ్రోన్ పైలట్లు కావలెను. ✆ 87125 51235

గురుకుల్ MEC, CA & CMA వారికి అనుభవం గల లెక్చరర్స్ (F) కావలెను. ఇంటర్వ్యూస్ @ గౌతమ్ డిగ్రీ కాలేజ్, Opp: మోడ్రన్ డిగ్రీ కాలేజ్, బెంజ్‌సర్కిల్, VJA. ✆ 88971 72345

డ్రైవర్లు కావలెను- Maruti Eeco, Dzire, Ertiga, Brezza డ్రైవింగ్ మరియు ఆఫీస్ పనికొరకు అనుభవం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, వయస్సు 40 సం. లోపు కలవారు. జీతం+DA ✆ 92464 75192 / 94

Wanted Male Warden for a Child Care Residential Institution at Vijayawada. (Night stay required) Age: 30 to 40 yrs. Q: Any Degree. Good Salary. Experience: Candidate working with children is must. Send your resume to: venkataswamy.rajarapu@caretoaction.org Contact: Ph: 78938 53344

ఎలక్ట్రీషియన్స్, హెల్పర్స్ కావలెను. వయస్సు 18-30 సం॥ లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర॥ ✆ 93921 33234

ప్రముఖ ప్రింటింగ్ కంపెనీలో పనిచేయుటకు డిజైనర్స్ & హెల్పర్స్ కావలెను. ఫోటో షాప్ & కోరల్ డ్రాలో అనుభవం ఉన్న వారు కావలెను. ✆ 99123 41915, 76598 29999

పోరంకిలో ప్రముఖ పబ్లికేషన్స్‌కు అనుభవజ్ఞులైన DTP ఆపరేటర్లు, లేడీ అకాడమిక్ కోఆర్డినేటర్స్ అకౌంటెంట్స్ కావలెను అనుభవం బట్టి జీతం ✆ 7730035678

ప్రముఖ వాచ్ షోరూం నందు సేల్స్ గర్ల్స్ కావలెను. Q:10th అభయ్ టైమ్స్, షాప్ No. 67, 68, స్వర్ణలోక్ కాంప్లెక్స్ ఏలూరు రోడ్డు, VJA ✆ 95537 22788

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం (VJA) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవక, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు 10th ఆపై చదివి, Age: 20-30 కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో+వ+జీ: 18-20 వేలు. ఏజెంట్ల కమీషన్: 5000 ✆ 9963521122, 9963101122

సెక్యూరిటీ గార్డ్స్ నాగార్జున యూనివర్సిటీ పరిసర ప్రాంతాలలో 12 గం॥ డ్యూటీ చేయుటకు అర్జెంటుగా కావలెను. ✆ 94902 48039, 94903 80213

ప్రముఖ నిధి బ్యాంక్ నందు మార్కెటింగ్ చేయుటకు మండలాల వారీగా ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. జీతం : రూ. 12,000 - 25,000/-. Contact: 94947 68445

స్థలము అమ్మకం
మచిలీపట్నం, మాచవరం నందు 373 చం॥గుల నివాస స్థలము కనీసపు ధర రూ.47,00,000/- గా, 436 చం॥గుల నివాస స్థలము కనీసపు ధర రూ.29,00,000/-గా నిర్ణయించి బ్యాంకు వేలము నందు అమ్మబడును.
98496 36989
79951 98451

ఆటోనగర్ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, జీతం: 11,000/-+PF+ESI 4 వీక్లీ ఆఫ్‌లు. Q:10th క్లాసు, 50 సం॥లోపు వారు సంప్ర: ✆ 88014 97437

ప్రముఖ ఆటోఫైనాన్స్ ఆఫీసు నందు డిగ్రీ చదివి, సొంత ఇల్లు, బైక్ కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Age: 25-30. Salary: 20-22 వేలు. ✆ 99495 58181, 90325 58181

Eng, Soc (EM) (6th - 10th) & PET Teachers-Attend demo with originals at St. Paul's School in Nallagunta, Gollapudi, VJA. Ph: 91828 28763, 73864 85919

విజయవాడ లోని ప్రముఖ రియల్ సంస్థ వారికి లేడీ టెలికాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & డిజిటల్ మార్కెటింగ్ లో అనుభవం ఉన్న అభ్యర్థుల కావలెను. మంచి కమీషన్ ✆ 91107 53627

హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/మగ/జంట కావలెను. ఫోన్: 9347556162 / 8309615249

షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 8985114453, 9391036931

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీ : 20K. Ph: 8977639662, 8977639663

కష్టపడేవాళ్ళు కావాలి VIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd. 9014885406

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం ఇవ్వాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.